**పత్రికాప్రకటన** **కాకినాడ, డిశంబర్ 23, 2017.**

రాష్ట్ర ప్రభుత్వం పేద వారు పండుగ జరుపుకునేందుకు సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ కానుకలు ఇచ్చి ఆదుకుంటుందని సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు తెలిపారు.

శనివారంనాడు ఆనందభారతి మున్సిపల్ హైస్కూల్‌లో పౌరసరఫరాల శాఖచే ఏర్పాటు చేసిన చంద్రన్న క్రిస్మస్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఏ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో బాటు పేదవారు క్రిస్మస్ పండుగ చేసుకునేందుకు క్రిస్మస్ కానుకను అందజేస్తుందన్నారు. కాకినాడ సిటీ నియోజకవర్గంలోని 44 డివిజన్లలలో క్రైస్తవులందరికి 24,903 కిట్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కిట్‌లలో కేజీ గోధుమ పిండి, అర కేజీ కంది పప్పు, అర కేజీ శనగ పప్పు, అర కేజీ బెల్లం, అర లీటర్ పామాయిల్, 100 గ్రాముల నెయ్యి ఒక సంచిలో పెట్టి అందజేయడం జరుగుతుందన్నారు. అందరికీ క్రిస్మస్ సందర్భంగా సమావేశాలు ఏర్పాటు చేసి, క్రిస్మస్ సభలు ఏర్పాటు చేసి, ఆనందభారతి, మెక్‌లారెన్ హైస్కుల్, జగన్నాధపురంలో క్రిస్మస్ వేడుకలు జరిపారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ కానుకలు ఇచ్చి ప్రజలను సంతోషపెట్టడం జరుగుతుందన్నారు. 2018 జనవరి 2వ తేదీ నుండి 12వ తేదీ వరకు జన్మభూమి కార్యక్రమం నిర్వహించి, అధికారులను ప్రజల వద్దకు తీసుకువచ్చి సమస్యలు అడిగి తెల్సుకుని ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. గత జన్మభూమి సభల్లో పింఛన్లు, ఇల్లు, కుళాయిలు లేవని దరఖాస్తులిచ్చారని, ఆ సమస్యలన్నిటినీ ప్రభుత్వం దృష్టిలో పెట్టి పరిష్కరించామని ఆయన తెలిపారు. పేదవారికి రు. 200/-కే కుళాయిలు వేయిస్తున్నామని ఆయన తెలిపారు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో 4,600 ఇళ్ళు మంజూరుకాగా, అర్హులను గుర్తించి, వారికి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు మళ్ళీ 3,600 ఇళ్ళు వచ్చాయని దరఖాస్తుదారుల్లో అర్హులను గుర్తించి మంజూరు చేయాలన్నారు. కరెంట్ కొరత లేకుండా చేశారని, ఎల్ఇడి వీధిలైట్లు వేయడం జరిగిందన్నారు. ఒక ప్రక్క అభివృద్ధి, సంక్షేమం జరుగుతున్నప్పటికీ పేద వారు తమ పిల్లలను బాగా చదివించాలని కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని సదుపాయాలతో పాటు అర్హులైన ఉపాధ్యాయులున్నారన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో 3000 మందిని జాయిన్ చేశారని, ఇంకా చేరే అవకాశం ఉందని ఆయన తెలిపారు. చంద్రన్న భీమా ద్వారా 1,03,500 మంది భీమా చేశారని ప్రమాదం వలన చనిపోతే ఐదు లక్షల రూపాయలు, మామూలుగా చనిపోతే రెండు లక్షల రూపాయలు బీమా చెల్లిస్తారన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సుంకర పావని మాట్లాడుతూ క్రైస్తవులు పండగలు క్రిస్టమస్ పండుగ జరుపుకునేందుకు ఆరు రకాల సరుకులతో కిట్ అందజేస్తుందని పండగను వారు సంతోషంగా జరుపుకోవాలన్నారు . ముఖ్యమంత్రివర్యులు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, ఆడపిల్ల పుట్టినప్పుడు గర్భిణీ మహిళ వరకు అనేక సేవలు అందజేస్తుందన్నారు. రంజాన్, క్రిస్మస్, సంక్రాంతికి పేద వారు పండుగ జరుపుకొనుటకు కానుకగా అందజేస్తుందన్నారు. క్రైస్తవులకు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమి పూజచేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో పాస్టర్ జోసఫ్ బెన్నీ క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలుపుతూ పండుగ సందర్భంగా క్రిస్మక్ కానుక ప్రభుత్వం అందజేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాస్టర్ జ్యోతి కుమార్ రెడ్డి ప్రార్ధనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం టౌన్ ప్రెసిడెంట్ సుంకర తిరుమల కుమార్, కాకినాడ అర్బన్ తహిశిల్దార్ బాలసుబ్రహ్మణ్యం, ఏఎస్ఓ పి.సురేష్, ఎంఎస్ఓ సూరిబాబు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )